# నగరం

సింధీ మూలం :
సుందరీ ఉత్తమ్ చందాని
తెలుగు అనువాదం :
చీమలమర్రి శ్రీనివాసమూర్తి

"వాళ్ళు ఆమె చేతులను బండ మీదుంచారు. ఆమె గాజులను పగల గొడ్తున్నారు. రామ్మా! రా. బయటి కొచ్చి చూడు"

పుషు నాకొంగు పట్టుకుని బయటికి లాక్కొచ్చింది. నా కళ్ళు మసకలు కమ్మాయి. ఆ చేతులు మా గుర్ఖా భార్యవి. ఎఱ్రని అందమైన గాజులు చిన్నచిన్న ముక్కలుగా, వెదజల్లబడి ఉన్నాయి. కాని పాలనురగలాంటి ఆ చేతుల అందం మాత్రం తగ్గలేదు. ఆమె బంధువులు, ముక్కున వ్రేలాడుతున్న రింగును తీసెయ్యమని చెప్తున్నారు. ఉబికిన నేపాలీ నేత్రాల మధ్యగా, క్రిందికి అందంగా జారిన ముక్కుకు, అతికినట్లు అందంగా వొదిగిన ఆభరణమది. చాలా బాగుంది. కాని పెనిమిటే లేనప్పుడు ఆభరణాలుండకూడదుగదా! అలంకార విహితమైన వదనం - పసిడి పచ్చని శరీరం మీద ముతక వస్త్రపు ఆచ్ఛాదన - ఆమె మౌనంగా రోదిస్తోంది.

"మమ్మీ! ఆమె ఎందుకేడుస్తోంది?"

ఏమని చెప్పాలి? ఏం సామాధానమివ్వాలి చిన్నపిల్లకు? చెప్పినా ఏం అర్థమవుతుంది? పాప కంఠం బరువుగా విన్పించింది. కొద్ది సేపాగితే ఆకళ్ళు వర్షించేలా ఉన్నాయి. నేను కళ్ళు తుడుచుకుంటూ "మన గుర్ఖా చనిపోయాడమ్మా"అన్నాను.

"చనిపోయాడా? ఎలా? ఎలా చనిపోయాడమ్మా?" పాప నా కాళ్ళను చుట్టేసుకుని ఏడుస్తోంది.

నిన్న, దురదృష్టవశాత్తు, మా గుర్ఖా రైలు క్రిందపడి మరణించాడని తెలిసిన దగ్గరనుండీ, అతనికి మా గృహసముదాయంతో ఉన్న అనుబంధాన్ని తలుచుకుంటూ కూర్చున్నాను. అన్నీ మనసులో రీలులా తిరుగుతున్నాయి.

మొదటి రోజు-

నలభై ఫ్లాట్లు, దాదాపు డెబ్బదిఐదుమంది నివసించే మా ప్రాంగణానికి గుర్ఖాగా వచ్చిన రోజున చూశాను. అతని కళ్ళు మిగతా గుర్ఖాలకుమల్లే లేవు. శరీరం కూడా రఫ్‌గా రాటుతేలినట్లుగా లేదు. కాని రాంసింగ్ ఆరోగ్యంగా చూడటానికి నదురుగా, చురుకైనా వాడిలా కనిపించాడు. ఆరోజే అనుకున్నాను ఇతడిక్కడ పనిచెయ్యడానికి పనికిరాడని.

ఒక రోజు -

టాంకులోకి నీళ్ళు ఎక్కటంలేదు. మునిసిపాలిటీ వాళ్ళు సరఫరా చేసే నీళ్ళు సరిపోయేలాలేవు. అది అతనికి పరీక్షా సమయమే అయింది. అందరూ అతని వెనకేపడ్డారు. "టాంకుల్లో చుక్కనీరులేదు" అన్నారొకరు. "నీకీ విషయం పట్టినట్లులేదు"అన్నారు మరొకరు. "ఆడవాళ్ళతోనా నీ మాటలు" అని నిలదీశారింకొకరు.

నేను నవ్వుకున్నాను. ఎదిగి వ్యక్తుడైన సాటి మనిషిని పట్టుకుని ఆడవాళ్ళు అలా మాట్లాడవచ్చునా? అతనూ మన లాంటి మనిషే. ఒకరికి సోదరుడే - మరొకరికి తండ్రే. కానీ....కానీ బొంబాయిలో అతనుకేవలం ఒక గుర్ఖానే. ఇక్కడి నగరప్రజలు! - వీళ్ళకు తెలిసిందల్లా గుర్ఖా అనేవాడు కొనుక్కున్న సేవకుడు మాత్రమే. అంతే;

కాని పాపం; అతను-


ఒకసారి ఫ్లాట్స్ యజమానులు కొందరితో, వారు తనపట్ల చూపుతున్న ప్రవర్తన, వారు అతన్ని దూషించే పద్ధతి, వారు ప్రయోగించే అసభ్యపదజాలం గురించి మొరపెట్టుకున్నాడు. "ఓహో! వీడొక్కడే సభ్యమానవుడు. మేమంతా సభ్యతను వదిలేశాం. చూడండి. ఈ గొప్పవ్యక్తి మొఖంలో ఎంతకోపమో! "అంటూ పిడిగుద్దులతో సన్మానించారు. అప్పటి దృశ్యాన్ని చూడటమేకాదు, ఆ మాటలను వీనులవిందుగా వినాలి కూడా.

అతను మౌనంగా అన్నీ సహించాడు. అప్పటినుండి కేవలం మౌనవ్రతుడైనాడు. బహుశా అతని జాతివాళ్ళు అతనికి చెప్పివుంటారు. బొంబాయి నగరంలో గుర్ఖా అనేవాడు బానిసగానే బతకాలని. ఆ బానిసకు కళ్ళుంటాయి, కానీ ఏమీచూడకూడదని; చెవులుంటాయి, కానీ ఏమీ వినకూడదని.

నలభై ఎనిమిది ఫ్లాట్లు. లెక్కలేనన్ని పనులు. పురమాయింపులు. పిండి పట్టించుకురావాలి. టాక్సీలలో లగేజీలను నింపాలి. వీరందరికోసం మార్కెటునుండి మటన్ తీసుకురావాలి. మరొకరి పిల్లలను స్కూలువరకు దింపిరావాలి. గుర్ఖా అనేవాడు అన్నిపనులు చేయాలి. అందుకనే అతను మూగవాడిలా అయిపోయాడు.

అతని జీతం మాత్రం అరవైరూపాయలు. అతనిక్కడొక్కడే బతకాల్సిందేనా? ఇంటికి కొంతైనా డబ్బు పంపాల్సిన అవసరముండదా? కొన్ని కుటుంబాలకోసం పాలు తెచ్చేవాడు. వీపున పాలసీసాలతో నిండిన సంచీలతో కన్పించేవాడు. వర్షమైనా, ఎండైనా ఎముకలుకొరికే చలైనా... అతను శిఖరాన్ని అధిరోహించటానికి బయలుదేరిన టెన్సింగ్‌లా అనుపించేవాడు నా కళ్ళకు.

ఒకసారి, రాధకోసం తెచ్చిన పాలసీసా మూతసరిగా బిగించిలేదు. "నీవు చేసే మోసాలు సాగవిక్కడ. చౌకబారుపాలు కొని ఖరీదైన మూత అమర్చి నన్నే మోసం చేయాలని చూస్తావా?" అంటూ గయ్యమని లేచింది అతనిమీద.



అతని కళ్ళనుండి సెగల పొగలు వెలువడినా పెదవి మాత్రం విప్పలేదు. ఆ తర్వాత వాళ్ళకు పాలుతేవటం మానేశాడు. "నీవు మిగతావాళ్ళకైతే పాలు తెస్తావుగానీ, నాకు మాత్రం తేవా? సరే చూడు. నీవు ఎలా ఇక్కడ పని చేస్తావో చూస్తాను. నీవిక్కడ కాపలాకున్నావుగానీ అందరికీ పాలు సరఫరా చేయటానికి కాదు" అని బెదిరించింది.

ఆశ్చర్యంగా లేదూ! దాదాపు పన్నెండు నెలల తర్వాత గానీ తెలిసిరాలేదు రాధగారికి, గుర్ఖా అనేవాడు కాపలాకేగానీ, ఇంటి పనులకు కాదని.

కాని అతను మాత్రం ఒక్క ఎదురుమాట కూడా మాట్లాడలేదు. పక్కబిల్డింగ్‌లో ఉన్న నౌకరు దగ్గర తనగోడు వెళ్ళబోసుకుని గుండెలోని భారం దింపుకున్నాడు. "పాలసీసాల మూతలు తీసి, దొంగ వ్యవహారం చేయదలచుకుంటే, మావూర్లోనే బందిపోటు దొంగగా బ్రతకలేనా? పెద్దఇల్లు, ఇద్దరు భార్యలు, ఒకబిడ్డ, అమ్మా, నాన్న అందర్నీ వొదిలి వచ్చింది పొట్టతిప్పలకేగా!" అని కళ్ళొత్తుకున్నాడు. చిన్నగులకరాయిని తీసుకుని కసిదీరా నేలకేసి కొట్టాడు.

అదే గుర్ఖా-

సెంట్రల్ గేట్ దగ్గర బొంగుమంచాన్నేసుకుని, కూర్చొనేవాడు. మోకాళ్ళమీదే దోమీత గ్రంథముండేది. అందులో నుంచి ఏదో చదివేవాడు. పాడేవాడు. చాలా మామూలుగా ఉండేది, కానీ నిండా కవిత్వమే. భక్తికవిత్వం. అంతకు ముందెవరూ వినిఉండరు. అతనిపాట చుట్టుప్రక్కల వాతావరణంలో ప్రకంపనలు కలిగించేది. ప్రతిఫ్లాట్ ముందుకూర్చుని భక్తిపారవశ్యంతో ఒక సాధుపుంగవుడు పాడుతున్నట్లుగా అనిపించేది. నవ్యనాగరికతా ప్రపంచంలో వీధులలో ఒంటరిగా సంచరించే ఒక పవిత్రపురాతన 'ఆత్మ'లా అనిపించేవాడు. అతని భాష మాట్లాడలేని జనం మధ్య, మర్యాదకోసమైనా కొన్ని మధురవాక్కులు పలుకలేని జనం మధ్య, అతని పాట తన ప్రకంపనల ద్వారా హృదయాలను ఏకం చేయాలని చేసే ప్రయత్నంలా భాసించేది.

అతని మనస్తత్వంలోని మరో పార్శ్వం-

జారీ అయిన ప్రతి ఆజ్ఞను పాలించటానికి అలవాటుపడిపోయాడు. కొందరు మిత్రు బలవంతపెడితే ఓ రోజు మద్యం తీసుకునివచ్చాడు. ఆ రోజు మాత్రం మూగతనం అతని నుండి పారిపోయింది. నిస్సిగ్గుగామాట్లాడాడు. నిర్లజ్జగా నవ్వేశాడు. మధ్యమధ్య ఏడ్చేశాడు. బాధతో లుంగలు చుట్టుకుని రోదించాడు. మనుషులందరూ ఎవరిఫ్లాట్లలో వాళ్ళు తలుపు తీసుకుని కూర్చున్నారు. బయట అతని ఒంటరి గుండె ఏడిచింది. మరో గుండె ముడికోసం. కదిలిన విశ్వాసం నుండి, కూలిన ఆశలనుండి ఆక్రోశంతో, ఆక్రందించే అతని నుండి భక్తి రసానికి బదులుగా కేవలం శోకరసం వెల్లువలా పొంగింది. అతను ఏం పోగొట్టుకున్నాడో తెలియదు. కాని ప్రతిఇంటి తలుపుతట్టి పోయినదాన్ని

వెతుకుతున్న వాడిలా వెంపర్లాడాడు. కాని తలుపులన్నీ మూయబడ్డాయి. చీకటి మడతల మధ్య ఎక్కడో ఏమూలో అలిసి నిద్రపోయాడు.

ఇంకోరోజు-

గుర్కా భార్య ఎరుపు బార్డరున్న చీరె ధరించి కన్పించింది. చిన్నకళ్ళు, అందమైన మొఖం, ముక్కున బులాకిరింగ్, పద్దెనిమిది సంవత్సరాల పసిడివన్నె శరీరంతో మెరిసిపోతోంది.

గుర్కా రాయాయణ పఠనం ముగించాడు. మధ్యాహ్న సమయంలో, కాంప్లెక్స్ యావత్తు నిశ్శబ్దంలో మునిగిన వేళ అతను ఆమెతో ఏదో తమ భాషలో అంటున్నాడు. ముఖకవళికలు, అభినయాన్నిబట్టి అతని మాటలను ఇలా ఊహించాను.

"నీ కిక్కడ బాగలేదుకదూ! నాకు తెలుసు. నీవు ఒంటరి తనం ఫీలవుతున్నావ్. కొద్దికొద్దిగా హిందీ మాట్లాడటం నేర్చుకో. బాధపడకు. నేనెప్పుడూ నీ పక్కనే ఉంటాగా! నీకేంకావాలో చెప్పు. ఈ రోజు సినిమా చూద్దామా? కొంతకాలం ఇక్కడ ఒంటరిగానే ఉన్నట్లు అనిపిస్తుంది. పిల్లవాడు పుడ్తే అదిపోతుంది. చిన్నగుడిసె వేసుకుందువు రేపు. నన్ను కొంత డబ్బులు సంపాదించనీ. నీ కొక కొత్త చీరె కొనిస్తాను. నాకు తెలుసు నీకొకటే చీర ఉందని. ఈ ఫ్లాట్లలో ఉన్న ఆడవాళ్ళని చూశావా. ప్రతి ఇక్కరికి కనీసం యాభై చీరెలుంటాయి. నేను నీ కోసం మరికొన్ని పైసలు అదనంగా సంపాదిస్తాను...."

అతని భార్య తన భాషలో సమాధానమిస్తుంది. "... నాకు యాభై చీరెలక్కరలేదు. రెండు చాలు. ఒకటి ఉతుక్కుని మరొకటి కట్టుకుంటాను" అని ఉంటుంది బహుశా.

సాయంత్రం మసక చీకట్లు ముసురుకునేవేళ, ఆమె బొంగుల మంచం మీద కూర్చున్న సమయాన, అందమైన ఆమె చేతులకున్న ఎర్రని గాజులు అందంగా మెరుస్తాయి. సిగ్గు, వినయము, చిరుమందహాసం.ఆమె మొఖంలో మార్చిమార్చి ప్రస్ఫుటిస్తుంటాయి. ఇప్పుడామె ఒకరి భార్య. కాని ఆమెకంటూ ఒక ఇల్లేది. మామూలునేల. అవును మామూలు నేలే ఆమెకు ఇల్లు.-

తరువాత గుడిసె వెలిసింది. ఐదడుగుల ఎత్తు. ఏడడుగుల పొడవు. ఆరడుగుల వెడల్పు. లోపలే వంటగది. ఆరుగురికి ఆతిధ్యం కల్పించకల్గినదైతే ఇల్లుకూడా విశాలమే అవుతుంది. చీమల బొక్కల్లోకూడా ఆతిధ్యానికి అనుపాయాలు (వసతులు) ఉంటాయి మరి.

ఆమెకు ఎనిమిదోనెల. గుడిసెలోపల కూర్చోవటం ఆమెకు ఇబ్బంది. బయట వేడిగాలి వీస్తుంటుంది. ఆ అభాగ్యురాలు కొన్నిసార్లు ఏ ఫ్లాట్ గుమ్మంముందో, లేదా అరుగుమీదో కూర్చుంటుంది. ఎవరైనా కొత్తవ్యక్తి అటుగావస్తే, ముఖం దాచుకుని ఆ స్థలాన్ని వదిలివెళ్ళిపోతుంది. సీత పాతివ్రత్యానికి వారసురాలు గదా!

గుర్కా చాలా శ్రమపడి పనిచేసి కొంత డబ్బు వెనకేశాడు. భార్య కాన్పుకోసం, హాస్పిటల్ ఖర్చుకోసం. కాని...

బిడ్డను తీసుకుని ఇంటికి వచ్చిన గుర్కా భార్యను చూస్తే దయనీయమనిపించింది. బిడ్డ వొంటిమీద సరియైనా ఆచ్ఛాదన కరువైంది. కొన్నిరోజులు ఆ బిడ్డ అర్ధనగ్నంగానే ఉన్నాడు. ఇది రాధచూసి, ఫ్లాట్స్‌లో ఉన్నవాళ్ళందర్నీ కలిసింది. "ఇది చాలా సిగ్గుపడాల్సిన విషయం. మనలో తలా ఒక చిన్నడ్రెస్ ఇచ్చినా ఆ తల్లి పిల్లకు నలభై మిది డ్రస్సులవుతాయి" అనింది. ఎవరో ఒకరు నడుం కట్టాలి. సాయంత్రంలోగా తీసేసిన బట్టలు గుర్కావాడి గుడిసెలో గుట్టగా పడ్డాయి.

బొంగుల మంచంమీదో, ఎత్తుగా కట్టిన అరుగుమీదో కూర్చుని పిల్లవానికి పాలిస్తూ మాట్లాడేది. వాడు తండ్రి నుండి పుణికిపుచ్చుకున్న కళ్ళతో చూస్తూ ఆ పిచ్చితల్లి మాటలన్నీ విన్నట్లుండేవాడు. సిగ్గుతో నిండిన స్వరంతో, మెల్లగా బహుశా పిల్లవాడితో అనేది. "నీ బొమ్మ తెలుసునా కన్నా? నీవు నిజంగా మీ తాతయ్య పోలికే. నిజంగా నీవు తాతయ్యను జ్ఞాపకం తెస్తున్నావు. నేను నిన్ను మన ఊరికి తీసుకుపోతాను. కొండలమధ్య వొదిగినట్లున్న లోయల్లోవుంది మనవూరు. మనకక్కడొక పాత ఇల్లుంది. చలికాలం నెగళ్ళువేసుకుని ఆరుబయట

బిడ్డను తీసుకుని ఇంటికి వచ్చిన గుర్కా భార్యను చూస్తే దయనీయమనిపించింది. బిడ్డ వొంటిమీద సరియైనా ఆచ్ఛాదన కరువైంది. కొన్నిరోజులు ఆ బిడ్డ అర్ధ నగ్నంగానే ఉన్నాడు. ఇది రాధచూసి, ఫ్లాట్స్ లో ఉన్నవాళ్ళందర్నీ కలిసింది. "ఇది చాలా సిగ్గుపడాల్సిన విషయం. మనలో తలా ఒక చిన్నడ్రెస్ ఇచ్చినా ఆ తల్లి పిల్లకు నలభైఎనిమిది డ్రస్సులవుతాయి" అనింది. ఎవరో ఒకరు నడుం కట్టాలి. సాయంత్రంలోగా తీసేసిన బట్టలు గుర్కావాడి గుడిసెలో గుట్టగా పడ్డాయి.

కూర్చుని మాట్లాడుకుందాం. కొన్నిసార్లు ఈటెలతో నెగడు చుట్టూచేరి నృత్యంచేస్తాం.

మీనాన్న కూడా డాన్స్ చేస్తాడు. ఈకెలు నెత్తిన ధరించి నేను జతకలుస్తాను. కొన్నిసార్లు చేతులతో చప్పట్లు చరుస్తూ, మరోసారి చేతిలో కొడవళ్ళతో డాన్స్ చేయటమంటే నాకు మహాసరదా. అబ్బ! ఎంత ఆనందంగా చేసేదాన్నో! ఇక్కడంతా ఒంటరి జీవితం. ప్రక్కన ఇంతమంది తిరుగాడుతున్నా, ఎక్కడో అడివిలో మారుమూల కాపురమున్నట్లుంటుందిక్కడ. మీనాన్న అవసరమైనంత డబ్బు కూడబెట్టగానే మనం మన ఊరెళ్ళిపోదాం. సైన్యంలో చేర[illegible] ఈ ఫాక్టరీకి [illegible]న చాలా డబ్బు సంపాయించుండేవాడు. కాని సైనికులు యుద్ధంలో నుంచి సాధారణంగా తిరిగిరారు. మనం తప్పకుండా మన వూరెళ్ళిపోదాం. నేను నీకు డాన్స్ నేర్పుతాను. అరెరే! అప్పుడే నువ్వు నడవటం నేర్చుకుంటున్నావే! మీ నాన్నలాగా...

ఈ రోజుకూడా ఆమె అక్కడే కూర్చుంది; పిల్లవాడికి పాలిస్తూ. మరో యిద్దరు గుర్కా స్త్రీలు ఆమె పక్కన కూర్చున్నారు. పైనున్న కాకి ఎందుకో తెగ అరుస్తోంది. మరో నలుగురు స్త్రీలు వచ్చి గుర్కావాని మృతదేహాన్ని తీసుకు వస్తున్నారని చెప్పారు. ఫ్లాట్లలో ఉండే చాలా మంది కింద గుమికూడారు. ఇప్పుడు వాళ్ళకు అతడి మంచితనం, సేవలు గుర్తొస్తున్నాయి. అందరూ ఇలాంటి చురుకైన, సాధుస్వభావుడైన వాడు ఈ గుర్కా వృత్తిలోకెలా వచ్చాడా అని బుగ్గలు నొక్కుకున్నాడు. అతని స్నేహితులు అతని మంచితనం ఆసరాతీసుకుని బాగా తాగించారు.

"ఈ ఫ్లాట్స్‌లో ఉన్నవాళ్ళెవరైనా, అతని మంచితనాన్ని ఆసరాచేసుకుని, అడ్డమైన పనులన్నీ చేయించుకోనివారున్నారా? కాని అందుకు బదులుగా కనీసం నాలుగు చిల్లరడబ్బులైనా వాడికిచ్చిన వాళ్ళున్నారా? పాపం. ఎన్నిపనులు చేసినా ఎప్పుడూ దేనికోసమూ యాచించలేదితను" అంటూ కళ్ళనీళ్ళు తుడుచుకుంది రాధ.

రాధ చాలా నిక్కచ్చిమనిషి. హృదయం మంచిదే. దయాస్వభావి. ప్రతిఫ్లాట్ నుండి పదేసి రూపాయల చొప్పున వసూలుచేసింది.

రేపు ఈ పల్లెటూరి గుర్కావాడి భార్య, రైల్లో తన ఊరికి పోతున్నప్పుడు ఇలా వసూలు చేసిన డబ్బంతా ఆ చిన్న పసికందుచేతిలో ఉంచుతుంది.

ఈ నగరం కేవలం డబ్బు ఇవ్వగలుగుతుంది.

అంతకు మించి

మరేమివ్వగలగుతుంది?

●

## యాచకుల రోషం!

కూటికిలేని వాళ్ళమేగాని రోషానికి కాదని బిక్షగాళ్ళు తమ ప్రతాపం చూపెట్టిన ఒకానొక సంఘటన ఇది. స్టయిల్‌గావున్న ఓ యువకుడు ఒకరోజు ఎంచక్కా తన గరల్‌ఫ్రెండ్‌తో కారులో షికార్లు కొట్టడానికి బయలుదేరాడు. నవ్వుతూతుళ్ళుతున్న ఆ జంట కారు,ఒక సిగ్నల్ దగ్గర రెడ్ లైట్ పడటంతో ఆగాల్సి వచ్చింది. దీంతో చంకలో చేతికర్రలున్న ఓ కుంటి బిక్షగాడు వాళ్ళదగ్గరకు వచ్చి "అమ్మా! దానం చేయండి, అయ్యా! దానం చేయండి" అని యాచించడం మొదలెట్టాడు. కబుర్లలో మునిగిన ఆ జంట ఆ బిక్షగాడి ఉనికిని ఏమాత్రం పట్టించుకోలేదు. ఇది గమనించిన బిక్షగాడు బిగ్గరగా అరవడం మొదలెట్టాడు. దీంతో చిర్రెత్తిన వాళ్ళు కారు విండో గ్లాస్ కిందికి దింపి వాడిని ఒక్క తోపుతోసారు. కిందపడిన బిక్షగాడు తేరుకుని ఒక్కవుదుటున లేచి తన చేతికర్రతో కారు అద్దాలు ఫట్...ఫట్ మనిపించడం ప్రారంభించాడు. కథ ఇంతటితో ముగియలేదు. ఆ చుట్టుపక్కలే వున్న మిగతా చెవిటి, మూగ, కుంటి బిక్షగాళ్ళు కూడా పోగయి తమ స్నేహితుడికి ఏదో అన్యాయం! జరిగివుంటుందని నిర్ణయించుకుని వాళ్ళు కూడా విజృంభించారు. కారుని తుక్కుతుక్కు చేయడమేగాక, ఆ యువకుడిని కారులోంచి కిందకి ఈడ్చి చితకబాదారు. ఇదే సమయంలో అనుకోకుండా అక్కడికో పోలీస్ జీప్ రావడంతో ఎక్కడి బిక్షగాళ్ళు అక్కడే గప్‌చుప్ !

